# అభివృద్ధే బీఆర్ఎస్ ఎజెండా

**- బీఆర్ఎస్ అభ్యర్థి లాస్యకు మద్దతుగా ప్రచారం**

**ఒకటో వార్డులో బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల, అభ్యర్థి సోదరి నివేదిత**

కారు గుర్తుకు ఓటు వేయాలని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్‌రెడ్డి, బీఆర్ఎస్ అభ్యర్థి లాస్యనందిత సోదరి నివేదిత ఒకటో వార్డులోని పలు ప్రాంతాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదివారం రాత్రి వార్డులో ఇంటింటికీ తిరిగి ఎన్నికల మ్యానిఫెస్టోను ప్రజలకు వివరిస్తూ కారుగుర్తుకు ఓటు వేసి లాస్యనందితను భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. సీఎం కేసీఆర్ దేశంలో ఎక్కడాలేని విధంగా ఆసరా పింఛన్‌ను పంపిణీ చేస్తున్నట్లు వారు తెలిపారు. వృద్ధులు, ఒంటరి మహిళలు, దివ్యాంగుల పింఛన్లు భారీగా ఇస్తూ రానున్న కాలంలో కూడా భారీగా పెంచుతున్నట్లు చెప్పారు. కరోనా కష్టకాలంలో ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేసిందన్నారు. కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే సంక్షేమ పథకాలు బంద్ చేస్తారని, రైతులు, మహిళలు, యువకులు కష్టాలు తెచ్చుకోవద్దన్నారు. కంటోన్మెంట్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన దివంగత ఎమ్మెల్యే సాయన్నను గుర్తు చేసుకోవాలని, ఆయన కూతురు లాస్యనందితను ప్రజలు ఆదరించాలని కోరారు. - కంటోన్మెంట్, నవంబర్ 13:



ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇంటింటి ప్రచారంలో ఓట్లను అభ్యర్థిస్తున్న బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్‌రెడ్డి, నివేదితలు



ఎన్నికల ప్రచారంలో భాగంగా బీఆర్ఎస్ అభ్యర్థి సోదరి నివేదితకి బొట్టు పెడుతున్న మహిళ

**ఆశీర్వదించాలి..ఓటు వేయాలి**



వృద్ధుడిని ఓటు అభ్యర్థించి ఆశీర్వాదం తీసుకుంటున్న బీఆర్ఎస్ అభ్యర్థి సోదరి నివేదిత



ఒకటో వార్డులోని రేషన్ దుకాణం వద్ద లబ్ధిదారులకు రేషన్ ఇస్తూ ఓట్లను అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి సోదరి నివేదిత



ఒకటో వార్డులో చిన్నారిని ఎత్తుకున్న బీఆర్ఎస్ అభ్యర్థి సోదరి నివేదిత



ముస్లిం మహిళను ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి సోదరి నివేదిత

## కాంగ్రెస్ కుట్రలను తిప్పికొడతాం
### బిషప్ ముల్కల భాస్కర్

మారేడ్‌పల్లి, నవంబర్ 13: బీఆర్ఎస్ పార్టీ మద్దతుతో క్రైస్తవులతో భారీ సమావేశం ఏర్పాటు చేసి కాంగ్రెస్ పార్టీ కుట్రలను తిప్పికొడతామని భారత క్రిస్టియన్ కౌన్సిల్ బిషప్ ముల్కల భాస్కర్, క్రిస్టియన్ పొలిటికల్ ఫ్రంట్ జెరూసలేం మత్తయ్య అన్నారు. సోమవారం సికింద్రాబాద్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో క్రిస్టియన్ జేఏసీ ప్రతినిధి కరుణాకర్, తెలంగాణ బిషప్స్ ఫెడరేషన్ ప్రతినిధి బిషప్ స్వామిదాస్ మాట్లాడుతూ... ఆల్ పార్టీ క్రిస్టియన్ డిక్లరేషన్ సమావేశమని చెప్పి క్రైస్తవులను రప్పించారని, కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా డిక్లరేషన్ చేసి ఆ పార్టీ క్రైస్తవులు, పాస్టర్లను మోసం చేసిందన్నారు. తెలంగాణలోని పాస్టర్లు క్లాసిక్ గార్డెన్‌లో అన్ని పార్టీలతో క్రైస్తవుల డిక్లరేషన్ ఉంటుందని ,పాస్టర్లు, క్రైస్తవులకు సమాచారం అందించారని.. కాని ఇక్కడకు వచ్చాక కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా అంటూ డిక్లరేషన్ విడుదల చేయించడం క్రైస్తవ సమాజాన్ని మోసం చేయడమేనన్నారు. రేవంత్‌రెడ్డి డైరెక్షన్‌లో కొంత మంది బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి వెళ్లిన నాయకులు క్రైస్తవులను తప్పుదారి పట్టించేలా పాస్టర్లను పిలిపించి మోసం చేశారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. త్వరలో బీఆర్ఎస్ పార్టీ అధినాయకుల సహకారంతో బహిరంగ సభను నిర్వహించనున్నట్లు వెల్లడించారు.

## ఈ ప్రమాదం చాలా బాధాకరం



ఉస్మానియా యూనివర్సిటీ, నవంబర్ 13 : బజార్‌ఘాట్‌లో జరిగిన అగ్ని ప్రమాదంపై గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతె శ్రీలతా శోభన్‌రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. మృతుల కుటుంబ సభ్యులకు ఈ సందర్భంగా ఆమె సంతాపాన్ని ప్రకటించారు. తక్షణమే పటిష్టమైన చర్యలను చేపట్టాలని జోనల్ కమిషనర్, డిప్యూటీ కమిషనర్లను ఆదేశించారు. గాయపడ్డవారికి మెరుగైన వైద్యాన్ని అందించాలని, మృతుల కుటుంబాలకు ప్రభుత్వ పరంగా రూ.5 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియాను అందిస్తామని మంత్రి కేటీఆర్ ప్రకటించారని ఆమె తెలిపారు. ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ తగిన చర్యలను తీసుకోవాలని ఆమె అధికారులను ఆదేశించారు.



బొల్లారం: లాల్‌బజార్ శ్రీ మహంకాళీ అమ్మవారి ఆలయంలో అమవాస్య దినాన్ని పురస్కరించుకొని సోమవారం ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో బోర్డు మాజీ సభ్యురాలు భాగ్య శ్రీ శ్యాం కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బడా గణేశ్ వద్ద సదర్ ఉత్సవాలు







పాడి పరిశ్రమలాభివృద్ధి కోసం యాదవులు ఆనవాయితీగా సదర్ ఉత్సవాలు నిర్వహించడం అభినందనీయమని ఎమ్మెల్యే దానం నాగేందర్ అన్నారు. మంగళారపు చౌదరి యాదయ్య యాదవ్ అండ్ బ్రదర్స్, ఖైరతాబాద్ నవయుగ యాదవ సంఘం సంయుక్తాధ్వర్యంలో సోమవారం రాత్రి నిర్వహించిన సదరోత్సవం వేడుకగా సాగింది. ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే దానం నాగేందర్ ఉత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా యాదవ యువకులు కర్రలతో విన్యాసాలు చేస్తూ నృత్యాలు చేశారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్ పర్సన్ కె. ప్రసన్న రామ్మూర్తి, నిర్వాహకులు యాదయ్య యాదవ్, మహేశ్ యాదవ్, రాజు యాదవ్, సుధాకర్ యాదవ్, మల్లికార్జున్ యాదవ్ పాల్గొన్నారు. - ఖైరతాబాద్